**కథ**

# పరిమళించిన మానవత్వం

**ఆంధ్రభూమి-ఆటా పోటీలో ఎంపికైన కథ**

**ఉదయం... సూర్యకిరణాలు ఇంకా తీక్షణతను సంతరించుకోలేదు. నల్లని రోడ్డు మీద నుండి తెల్లని అంబాసిడర్ కారు జోరుగా పోతోంది. డ్రైవర్ తాజుద్దీన్ అంత జోరులోనూ రోడ్డుమీద గతుకుల్ని తప్పించుకుంటూ తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ నడుపుతున్నాడు కారు.**

కార్లో రావ్ దంపతులు, ఘోష్ దంపతులు కూర్చున్నారు. ప్రయాణం కలకత్తా నుండి మాయాపూర్‌కు.

"ఇటువైపు వెళ్తే బంగ్లాదేశ్ వస్తుంది"

ఘోష్ పక్కనే ఉన్న ఒక రోడ్డు చూపించాడు.

"బంగ్లాదేశ్... సోనియర్?"

ఆశ్చర్యపోతూ అడిగాడు రావ్.

"ఎస్! బంగ్లాదేశ్! నేను వెళ్లి వచ్చాను. మీకు తెలుసా! పాస్‌పోర్టు, వీసా కూడా అక్కర్లేదు"

బదులిచ్చాడు ఘోష్.

నమ్మలేనట్లు చూశాడు రావు.

"ఎక్కడికి? ఢాకా వెళ్లారా?"

"కాదు. జెస్సోర్! అది మా పూర్వీకుల ఊరు. మా తాత ముత్తాతలు బాగా ఉన్నవాళ్లు. ఒక విధంగా చెప్పాలంటే జమీందార్లు. ఆస్తులూ... భవంతులు...అన్నీ అక్కడే వది లేసి ఇండియా వచ్చేశారు మా నాన్నగారు" అన్నాడు ఘోష్.

ప్రయాణంలో కాలహరణానికి కథలు చెప్తున్నాడు అనుకున్నాడు రావ్. ఆడవాళ్లిద్దరు గుసగుసలాడుతు న్నారు. ఘోష్ పత్ని రావ్ సతీమణితో నిజమే అన్నట్లు నమ్మబలుకుతుందేమో!

"డ్రైవరు సాబ్! గాడీ రోకో" దర్పంగా ఆదేశించాడు ఘోష్.

కారు రోడ్డు పక్కనున్న చిన్న హోటల్ ముందు ఆగింది. నలుగురు దిగి హోటల్‌లోకి నడిచారు. తాజుద్దీన్ మాత్రం కారు చుట్టూ తిరిగి టైర్లలో గాలిని పరిశీలిం చాడు.

టీ ఆర్డరు చేశాడు రావు. తినడానికి ఏమైనా దొరుకు తుందేమోనని అద్దాల బీరువాల్లోకి చూస్తున్నాడు.

"కీ దాదా! మిస్టి ఖా బోనా?"

అడిగాడు హోటల్ సర్వరు.

"న...నమోసా దేనా..."

అంటూ రావ్ తల వెనుక్కు తిప్పేసరికి సర్వర్ లేడు. గాలి వేగంతో పదార్థాలు తెచ్చే ప్రయత్నం జరుగుతుం దేమో అనుకున్నాడు రావ్.

అందరూ టిఫిన్ చేసిన తరువాత కారు బయల్దేరింది.

"ఇది శాంతిపూర్ రావుసాబ్!"

కారు ఒక ఊరును దాటి వెళుతుంటే ఘోష్ అన్నాడు.

"శాంతిపూర్ దేనికి ప్రసిద్ధి?"

అనుబంధంగా ఒక ప్రశ్న కూడా వేశాడు. తెలీదన్నట్లు తల అడ్డంగా ఊపాడు రావు.

"చేనేత వస్త్రాలకు ఈ ఊరు ప్రసిద్ధి. ప్రపంచ వ్యాప్తంగా పేరుపొందింది. నా పెళ్లికి ఈ శాంతిపూర్‌లో తయారైన చేనేత ధోవతి కట్టుకున్నాను" అంటూ తన్మయంగా భార్యవైపు చూశాడు ఘోష్. ఆమె కూడా భర్తవైపు ఆరా ధనా పూర్వకంగా చూసింది.

కారు ఒక పల్లె గుండా వెళుతోంది. ఆరేళ్ల పిల్లాడు రోడ్డుపై కారుకు అడ్డంగా పరుగెడుతూ వచ్చాడు. డ్రైవర్ తాజుద్దీన్ బాబుని తప్పించి పక్కనే ఉన్న ఎద్దుల బండిని ఢీకొనకుండా చాకచక్యంగా తప్పించి మళ్లీ సాఫీగా నడప సాగాడు.

కార్లోని నలుగురికి క్షణకాలం గుండెలు ఆగి మళ్లీ కొట్టుకోవడం ప్రారంభించాయి.

"మంచి ఎక్స్‌పర్ట్ డ్రైవరులాగున్నాడు"

ఘోష్ కామెంటుకు అవునన్నట్లు తలూపాడు రావు.

"మనం దిగిపోయినపుడు డ్రైవర్‌కు మంచి గిఫ్ట్ ఇవ్వాలి" ఘోష్ డ్రైవరు భుజం తడుతూ అన్నాడు. తాజు ద్దీన్ తన సర్వీసులో ఇటువంటివి సాధారణం అన్నట్లు చిన్నగా నవ్వి ఊరుకున్నాడు.

రావు దంపతుల కొడుకు విప్లవ్. హైదరాబాద్‌లో ఒక ప్రైవేటు కంపెనీలో పెద్ద పొజిషన్‌లో ఉద్యోగం. ఇటీవలె బదిలీపై కలకత్తా వచ్చాడు. కలకత్తాలో అంతవరకు ఆ పోస్టులో పనిచేస్తున్న రిత్విక్ ఘోష్ దంపతుల అబ్బాయి. ఈ విధంగా రెండు కుటుంబాలకు సాన్నిహిత్యం.

ఉన్న ఊరికి, కన్న తల్లిదండ్రులకు దూరంగా విప్లవ్ వంటరిగా ఎలా ఉంటున్నాడోనని తల్లి చింత. "మీ ఇద్దరూ ఒకసారి కలకత్తా వచ్చి వారం రోజులు ఉండి, వెళితే నేనిక్కడ ఎలా ఉంటున్నానో మీకే అర్థమవు తుంద"ని విప్లవ్ బదులు. కొడుకు దగ్గర కొన్ని రోజులు గడుపుదామన్న భార్య పోరు పడలేక ఈ ప్రయాణానికి సన్నద్ధమయ్యాడు రావు.

★ ★ ★

యమహానగరి కలకత్తాపురి... అని వేటూరి రాసిన గీతా నికి ప్రతిరూపంలా ఉంది కలకత్తా మహానగరం. పొద్దున్న ఆరు గంటలకు నిద్రలేచిన నగరం అర్థరాత్రి దాటిన తరు వాతగాని నిద్రలోకి జారుకోదు. రోడ్లమీద బస్సులతోపాటు పరుగెత్తే ట్రాంలు...భూగర్భంలోంచి రాకెట్ వేగంతో దూసుకుపోయే మెట్రోరైళ్లు...ఎక్కడ చూసినా ఉరు కులు...పరుగులు. దీంతో పోలిస్తే భాగ్యనగరం కొంత ప్రశాంతంగా ఉంటుంది అనుకున్నాడు రావు.


ఉద్యోగం స్థాయిని బట్టి విప్లవ్ ఉండేందుకు సకల సౌక ర్యాలతో భవంతి. ఉదయం తొమ్మిదింటికే ఆఫీసు కారు రావడంతో సెల్‌ఫోనులో ఆఫీసు వ్యవహారాలు మాట్లా డుతూ కారెక్కిన విప్లవ్ రాత్రి పది దాటితేనే పునర్దర్శనం. వచ్చి మూడు రోజులవుతున్నా రోజూ ఇదే తంతు. విప్లవ్ తల్లిదండ్రులిద్దరికీ ఇంట్లో అలా గడపడానికి విసుగొ స్తుంది. అదే మాట తల్లిదండ్రులు తనతో చెప్పకుండానే తాను గ్రహించినట్లు విప్లవ్ వాళ్లకు మాయాపూర్ వెళ్లి రమ్మని, మంచి పర్యాటక ప్రదేశమని సూచించాడు. తోడుగాను, గైడ్‌గాను ఉంటారని కలకత్తాలోనే ఉంటున్న రిత్విక్ తల్లిదండ్రులు ఘోష్ దంపతులను వెళ్లమని రిక్వెస్టు చేశాడు. సడన్ బ్రేక్‌తో కారు ఆగడం, ఉలిక్కిపడి ఊహల్లోంచి వాస్తవంలోకి వచ్చాడు రావు. ఎదురుగా నలుగురు కాలేజీ అమ్మాయిలు అంత ట్రాఫిక్‌లో ఈ కారును చూసుకోకుండా రోడ్డు దాటుతున్నారు.

"వాహ్!" ఘోష్ బయటికే అరిచాడు. "మన మాటలు మన లోకంలో మనం ఉన్నా డ్రైవర్ సాబ్ మాత్రం తన కార్యదీక్షలో నిమగ్నమై ఉన్నారు" ఘోష్ మరోమారు డ్రైవర్ తాజుద్దీన్ భుజం తట్టి అభినందించాడు. డ్రైవరు మళ్లీ చిరునవ్వే బదులిచ్చాడు.

మధ్యాహ్నం ఒంటి గంటకు కారు మాయాపూర్ చేరు కుంది. "ఇంత ట్రాఫిక్‌లోను, గతుకుల రోడ్డు పైనా అల సట తెలీకుండా ఒళ్లు హూనం కాకుండా నడిపావు భాయ్! అసలు నాకు ప్రయాణం చేసినట్లే లేదు" అని డ్రైవర్‌ని అభినందిస్తూ కారు దిగాడు ఘోష్. అతనితో పాటు మిగిలిన వారు దిగారు.

మాయాపూర్ ప్రాంతంలో ప్రతి అంగుళం తెలుసు ఘోష్‌కు. "ముందు మనం భోజనం చేయాలి" అంటూ అందర్నీ బయల్దేరదీశాడు ఘోష్.

మాయాపూర్ అంతర్జాతీయంగా పేరుపొందిన 'ఇస్కాన్' సంస్థ ఆధీనంలో ఉంది. చైతన్య ప్రభువుపుట్టి పెరిగిన మాయాపూర్‌ను కేంద్రంగా చేసుకొని ఇస్కాన్



భక్తులు కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో దీన్ని మంచి పర్యాటక కేంద్రంగా, పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దారు. ఇస్కాన్ మందిరం, మ్యూజియం, సత్రాలు నిర్మించి భక్తులకు, సందర్శకులకు వారి సాంప్రదాయాలతో సకల సౌకర్యాలు కల్పించారు.

భోజనశాల కూడా ఒక ప్రత్యేకతతో ఉంది. నేల మీద బారులు తీర్చిన సిమ్మెంటు దిమ్మలు, కింద కూర్చున్న పర్యాటకులకు ఆ దిమ్మల మీద విస్తరాకుల్లో పులగం, నిమ్మచెక్కలు వడ్డిస్తున్నారు ఇస్కాన్ భక్తులు. మట్టి పిడతల్లో నీళ్లు అందిస్తున్నారు. తేపుడుబళ్లలో తెచ్చి అన్నం, పప్పు, కూరలు క్షణాల్లో వడ్డిస్తున్నారు. రావ్ మితాహారి. అయినా వేడివేడి పదార్థాలు రుచికరంగా ఉండడంతో రెండుసార్లు వేయించుకొని తిన్నాడు. ఉల్లి, వెల్లుల్లి లేకుండా వండిన పదార్థాలని ఘోష్ చెప్పడంతో ఆశ్చర్య పోయాడు. హైదరాబాదు వాసులైన రావు దంపతులకు ఇదో వింత వార్త.

భోజనానంతరం భుక్తాయాసం తీర్చుకునేందుకు సిమెంటు సోఫాల్లో కూచున్నారు నలుగురు. వారికి కొద్ది పాటి దూరంలో డ్రైవర్ తాజుద్దీన్ కూడా ఇంకో సోఫా మీద కూర్చున్నాడు. ఒక బెంగాలీ యువకుడు అమెరికన్ యువతిని పెళ్లి చేసుకొన్నట్లుంది. ఆమెకో చీరకట్టి పాదాలకు పారాణి రాసి, నుదుట సిందూరం, జడలో పూలతో అసలే తెల్లగా ఉన్న ఆ అమ్మాయి తెలుపుతో మిళితమైన ఎరుపులో ఒళ్లంతా కెంపులు పొదిగినట్లుంది. హిందూ సాంప్రదాయానికి ప్రతినిధిలాగా ఉంది. వాళ్ల ఎదురుగా ఉన్న కొంతమంది వృద్ధ దంపతులకు ఆ వధూవరులిద్దరు పాదాభివందనం చేసి వారి పాదధూళి నుదుట రాసుకుంటూ చూస్తున్న రావుకి ఎంతో ఉద్వేగం కలిగింది. 'హేట్సాఫ్ టు ది ల్యాండ్ ఆఫ్ హిందూ కల్చర్' మనసులో అనుకుంటున్నట్లు బయటకు అనేశాడు.

"మందిరంలోకి వెళదాం"

ఘోష్ లేచాడు. మిగిలిన వారు అతన్ని అనుసరించారు. మందిరంలో ఇస్కాన్‌కు మూల పురుషుడైన ప్రభుపాదస్వామి ఎత్తయిన విగ్రహం పాలరాతితో మెరిసిపోతోంది. మూడంతస్థుల ఆ భవనంలో మ్యూజియంను చూస్తూ మెట్లెక్కుతూ ఆలయ శిఖరాగ్రానికి చేరుకున్నారు. అక్కడి నుండి చూస్తే పక్కనే దూరంగా ప్రవహిస్తున్న నది తన గమనాన్ని నిలిపి నిశ్చలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. మరో వైపు చైతన్య ప్రభువు ఆశ్రమం, కొన్ని వందల ఎకరాల్లో పరచుకొన్న పచ్చదనం, వెలుగును తమ సొంతం చేసుకున్నట్లు విరబూసిన పూలతో నిండి ఉన్న చెట్లను చూస్తూ కిందికి దిగారు.

సమయం నాలుగు గంటలు కావస్తోంది. అది రావుకి టీ టైం. రెస్టారెంట్‌కి వెళ్లి కూర్చున్నారు. సెల్ఫ్ సర్వీసు. పాలలో అల్లం, మిరియాల పొడి వేసి టీ ఘాటుగా గమ్మత్తుగా ఉంది. రెస్టారెంట్‌లో ఉన్న వాళ్లందరూ తెల్లవాళ్లే. అమెరికన్స్ ఆడా మగా ఇస్కాన్ ప్రభావానికి ఆకర్షితులై తమ జీవన విధానాన్ని మార్చుకున్నారు. మాయాపూర్ లోనే పెళ్లి చేసుకొని పిల్లాపాపల్తో పిలకలను పెంచుకుని హరినామ సంకీర్తన చేస్తూ ప్రశాంతంగా కాలం గడుపుతున్నారు.

ఇండియాలో పెద్ద పెద్ద చదువులు చదివి పడమరకు పరుగెత్తి మన సంస్కృతిని, సంప్రదాయాల్ని, వ్యక్తులను కట్టిపడేసే ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు సైతం కాలదన్ని డాలర్ల రేసులో పడి కొట్టుకుపోతున్న ప్రస్తుత యువత

**ఆనందరావ్ పట్నాయక్**

రాన్ని తలచుకొని రావు ఒక నిట్టూర్పు విడిచాడు.

తిరిగి తిరిగి కారు దగ్గరకు చేరుకొనేసరికి సంధ్యా సమయం కావొచ్చింది. ఒక వ్యక్తి సత్సంకల్పానికి, నిర్విరామకృషికి అంకితభావంతో సహకరించే అనుచరులుంటే ఎంతటి సుందర స్వప్నాన్నయినా కార్యరూపంలో ప్రదర్శించొచ్చు అనుకున్నాడు రావు. ఆ ప్రాంతాన్నంతా సందర్శించిన తరువాత నలుగురికీ ఆ ప్రాంతాన్ని అంత తొందరగా వదలాలని లేదు. అయితే అప్పటికే చిరుజల్లు ప్రారంభమయింది. అయిష్టంగానే అందరూ కారెక్కారు. సెక్యూరిటీవాడు కారు వెళ్లేందుకు గేటు తెరుస్తూ "సాబ్ బక్షీన్ దీజియే" అన్నాడు.

నిజానికి ఇస్కాన్ మందిర ప్రాంతంలో టిప్సుకు ఆస్కారం లేదు. అమెరికా, ఇండియాకు చెందిన ఇస్కాన్ భక్తులు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి సుందర స్వప్నానికి ఇచ్చిన ఆకృతి ఆ ప్రాంతం. అక్కడ అవినీతికి తావు లేదు. అయినా రావు ఇరవై రూపాయల నోటు ఇచ్చాడు. సెక్యూరిటీ గార్డు ఇస్కాన్ భక్తుడు కాడు. ఇండియన్. దేశంలో బక్షీన్‌లు, లంచాలు సాంప్రదాయాలుగా మారుతున్న పరిణామాలకు రావు అతీతుడు కాడు.

"మనం కలకత్తా ఎన్ని గంటలకు చేరుకుంటాం?" డ్రైవరు తాజుద్దీన్‌ను అడిగాడు ఘోష్.

"రాత్రి పది దాటుతుంది సాబ్!" బదులిచ్చాడు తాజుద్దీన్.

"ఏంటీ! వచ్చేటప్పుడు మూడు గంటల్లోనే వచ్చేశాం. ఇప్పుడు అదే దూరం చేరేందుకు లేటెందుకు?" ఘోష్ సందేహం.

"ఈ రూటులో లోడు లారీలు తిరుగుతాయి సాబ్. అవన్నీ టాక్సు ఎగ్గొట్టి దొంగ సరుకులు తీసుకెళ్లే బళ్లు, చిన్న వాహనాలకు సైడు ఇవ్వరు. పైగా వర్షం పడుతోంది. వేగంగా వెళితే కారు స్కిడ్ అయ్యే ప్రమాదముంది" వినయంగా జవాబిచ్చాడు తాజుద్దీన్.

"అరే! రేపు ఉదయాన్నే మేం ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌కి వెళ్లిపోవాలి. సామాన్లు కూడా ఇంకా సర్దుకోలేదు" అంటూ రావు ఆతృత ప్రకటించాడు. నిజానికి వాళ్లు మర్నాడు వెళ్లడం లేదు.

"తాజుద్దీన్ మన బెంగాల్ వాసుల సత్తా హైదరాబాదీలకు చూపించాలి. నీ నైపుణ్యం వచ్చినప్పుడు చూశానుగా...విమానంలా పోనీ!" ఆర్డరేశాడు ఘోష్.

డ్రైవర్ హెచ్చరించినట్లే ట్రాఫిక్ రద్దీగా ఉంది. ఎదురుగా వస్తున్న లారీల వాళ్లు సైడు ఇవ్వడం మాట అటుంచి కనీసం హెడ్‌లైట్లు కూడా ఆర్పడం లేదు. ఒక లారీ కారు దాటి వెళ్లిన మరునిముషం కారు ఓ చీకటి సొరంగంలోకి వెళ్తున్నట్లుంది. అయినా తాజుద్దీన్ యజమానుల ఆదేశానుసారం కారు వేగంగా నడుపుతున్నాడు. వాహనాలను చాకచక్యంగా తప్పిస్తున్నాడు.

కారులోని నలుగురు ఇస్కాన్ ఆశ్రమంలో ప్రశాంతత, ప్రభుపాదుల వారి జీవిత చరిత్ర గురించి చర్చించుకుంటున్నారు.

ఇంతలో కారు సడన్‌బ్రేక్‌తో ఆగింది. ఎదురుగా వస్తున్న ఓ మూడు చక్రాల వాహనం ముందు (దాన్ని ట్రాలీగాడీ అంటారు ఆ ప్రాంతంలో) కారు ఆగింది. తాజుద్దీన్ ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా ఎదురుగా వచ్చిన వాహనంలోని ప్రయాణీకులకు పెద్ద ప్రమాదమే జరిగేది. ట్రాలీ డ్రైవర్ కారుకు సైతం దారివ్వకుండా ఎదురుగా అలా వస్తున్నాడంటే రానున్న ప్రమాదాన్ని తాజుద్దీన్ ముందే శంకించాడు. అంతవరకు రికామిగా ఉన్న పల్లె జనం కారు చుట్టూ మూగిపోయారు. కారుకేం కాలేదు. ట్రాలీకి, అందులోని మనుషులకు కూడా ఏం జరగలేదు.

"డబ్బు కట్టు" అంటూ డిమాండు చేశారు పోరంబోకు జనం.

"డ్యామేజేమీ జరగలేదు. కనుక ఎందుకు కట్టాలి" అన్నది తాజుద్దీన్ ప్రశ్న.

అయితే స్థానబలం పల్లె జనంది.

"కార్లో కూర్చున్న బడాబాబులను బయటకు లాక్కురండి" అంటూ ఆర్డరేశాడు పోరంబోకు పల్లెజనంలో నాయకుడి లాంటి మనిషి.

డ్రైవరు రెండు చేతులూ జోడించి "వారు నా అతిథులు. వారినేమీ చెయ్యొద్దు" అంటూ బ్రతిమాలాడు. కొంతమంది ముందుకు వచ్చి తాజుద్దీన్ చొక్కా పట్టుకొన్నారు. ఘర్షణలో ఒకరి చేయి తాజుద్దీన్ కంటికి తగలడంతో "యా! అల్లా!" అన్నాడు బాధగా.

"అరె! ఏ ముసల్మాన్! వరారో, పీటో.." గోల. డ్రైవరు ఏమాత్రం భయపడకుండా 'కొడతారా కొట్టండి' అంటూ వీపు చూపించాడు.

కారులో ఉన్న ఆడాళ్లలో రావు భార్య "మన నగలు దోచుకోరు కదా!" అంది ఘోష్ అర్ధాంగితో. మాట్లాడొద్దు అన్నట్టు సైగ చేశాడు ఘోష్. డ్రైవరు శాంతాన్ని చూసి వెనుదిరిగిపోతే రేపు జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో తన ప్రెసిడెంటు పోస్టుకు ఎసరు తప్పదు. తన ప్రతాపాన్ని ప్రజలకు చూపడానికి ఇదే సరైన తరుణం అనుకున్నాడు జనంలో నాయకుడిగా చలామణి అవుతున్న వ్యక్తి.

'సంఘటనను సొమ్ము చేసుకోవాలి. ఆ సొమ్ముతో తన వెంటనున్న వాళ్లకు విందు చేయాలి' అతనిలోని రాజకీయ లక్షణాలు ఒక్కొక్కటి బయటకొస్తున్నాయి.

"సరె! గొడవెందుకు, ఓ వెయ్యి రూపాయలు ఇచ్చిపో! మేమందరం విందు చేసుకుంటాం" అన్నాడు.

"నా దగ్గర లేవు" స్థిరంగా బదులిచ్చాడు తాజుద్దీన్.

"మన జేబులో సొమ్ము దోచుకోరు కదా!" భయంతో నెమ్మదిగా అన్నాడు రావు.


"మాట్లాడొద్దన్నానా! మన దగ్గర డబ్బున్నట్టు మీరే వారికి చెప్పేట్టున్నారు" కసురుకున్నట్లు అన్నాడు ఘోష్. నోరు మూసుకున్నాడు రావు. ఆడాళ్లిద్దరూ నగలు కనపడకుండా పైటల్ని మెడ చుట్టూ కప్పుకున్నారు.

"నీ దగ్గర లేకపోతే మీ యాజమానుల్ని అడిగి తీసుకురా!" కోపంగా అన్నాడు నాయకుడు.

"నేనడగను! వాళ్లు ఇస్తానన్నా ఇవ్వనీయను. ఇది అన్యాయం. వాళ్లు నా అతిథులు" మరింత

## మేమొద్దంటామా?

'వర్షం' చిత్రంలో పాటతో తెలుగు ప్రేక్షకుల గుండెల్ని హత్తుకున్న త్రిష ఇప్పుడు ఆ పాట చరణంతో ఎం.ఎస్.రాజు నిర్మిస్తున్న కొత్తచిత్రంలో నటిస్తోంది. 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా?' అంటూ సుమంత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ పతాకం నుంచి తెరకెక్కనున్న ఈ చిత్రంలో సిద్దార్థ హీరోగా నటిస్తున్నాడు. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు. త్రిష అందచందాలు, సంగీతం ఈ చిత్రానికి ప్లస్ పాయింట్లు అంటున్నారంతా.



స్థిరంగా చెప్పాడు తాజుద్దీన్. నాయకుడు ఉగ్రుడయిపోయాడు.

"అయితే నీకు గుణపాఠం తప్పదు" అన్నాడు తీవ్ర స్వరంతో.

"ఏ పాఠానికైనా నేను సిద్ధమే. ముందే చెప్పాను కదా! ఇది అన్యాయమని" తాజుద్దీన్ బదులిచ్చాడు.

"అయితే నీకు హజామత్ తప్పదు" ముస్లింలకు ఎక్కడ దెబ్బకొట్టాలో ఆ నాయకుడికి తెలిసినట్లుంది తీవ్రస్వరంతో హెచ్చరించాడు.

ఎంతటి వాడయినా మతానికి విరుద్ధంగా నడుచుకోడు. తన మతానికి కట్టుబడి నడుచుకుంటున్న ఒక ముస్లిం ప్రాణాలు పోయినా గడ్డం గీయించుకునేందుకు అంగీకరించడు.

"నా ప్రాణం పోయిన తరువాతే ఆ పని మీరు చేయగలరు"

తాజుద్దీన్ కంఠంలోనూ బాధ, కోపం, క్రౌర్యం మిళితమై ధ్వనించాయి. నాయకుడు వేస్తున్న ప్రతీ బాణం వెనుదిరిగి తనకే తగులుతోంది.

స్థానబలంతో పేట్రేగిపోతున్నాడు తప్ప సహజంగా అతడు ధైర్యవంతుడు కాడు.

"ఒరే.. వీడ్ని రోడ్డు పక్కనున్న చెట్టుకు కట్టేయండి. తరువాత చేయాల్సిన శాస్తి చేద్దాం" వెంటున్న జనానికి ఆర్డరేశాడు.

గొడవ పెద్దదవుతోందని గ్రహించి కార్లోని పెద్దలు కిందకు దిగారు. అప్పటికే నాయకుడి వెంట జనం తాజుద్దీన్‌ను తీసుకెళ్లిపోయారు.




కలకత్తా వైపు వెళుతున్న మరో టాక్సీని ఆపి అందులో నలుగురు పెద్దలు ఎక్కేరు. కారు కలకత్తా వైపు పోతోంది. నలుగురూ నిశ్శబ్దంగా ఉన్నారు. పర్యటనకు బయల్దేరినపుడు డ్రైవరు తాజుద్దీన్ నైపుణ్యాన్ని అడుగడుగునా పొగిడి ఇనాంలిస్తానన్న ఘోష్ నిశ్శబ్దంగా రోడ్డు వైపు చూస్తున్నాడు.

ఆపదలో చిక్కుకున్న మనిషి బలహీనుడైతే పక్కవారి మీద ఆధారపడి తనను రక్షించమనడం ఆపద్బాంధవీయం. ఆపదలో ఉన్న వాళ్లను తోటి మనిషి రక్షించుకోవడం ఆపద్ధర్మం. నిస్సహాయుడిగా ఉన్నా, ఆపదలో చిక్కుకున్న తమకు ఎటువంటి ప్రమాదం కలగకూడదని తాజుద్దీన్ అడ్డుపడిన తీరు అతని ఆపద్ధర్మం. మరి తమదో? రావు ఆలోచనలో పరిపరివిధాలుగా సాగుతున్నాయి.

వ్యక్తి పూజకు వత్తాసు పలికే మనిషి తోటి మనిషి ఆపదలో పడితే ఆదుకోడేం? అల్లరి మూక అడిగిన వెయ్యి రూపాయలు ఇచ్చేస్తే ఆ కిరాతక చర్యకు వాళ్లు పాల్పడే వారా? ఆపాటి సొమ్ము ఈ పెద్దల దగ్గర లేదా? ప్రభుపాదుడు వారి చర్యను హర్షిస్తాడా? పుణ్యక్షేత్రాలను, చారిత్రక పర్యాటక ప్రాంతాలను సందర్శించేవారు అక్కడి ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆదర్శనీయ మార్గాలను తెలుసుకునేందుకా? అందాలను ఆస్వాదించి ఆత్మసంతృప్తి చెందడానికా?

★ ★ ★

సమయం ఉదయం ఆరు గంటలు. విప్లవ్ ఇంట్లోని హాల్లో ఘోష్, రావు కాఫీ సేవిస్తూ పేపరు చదువుకుంటున్నారు. కాలింగ్ బెల్ మోగింది. ఇంత ఉదయాన్నే ఎవరబ్బా అనుకుంటూ లేచి తలుపు తీశాడు రావు. అతని వెంటే బయటకొచ్చాడు ఘోష్. ఎదురుగా నిలబడిన వ్యక్తిని చూసి ఇద్దరూ స్థాణువులయ్యారు.

ఎదురుగా తాజుద్దీన్!

ఒంటినిండా గాయాలు. చిరిగిన దుస్తులు. గడ్డం మాత్రం ఉంది.

తమమీద పగతీర్చుకోడానికి వచ్చాడా? వెంట తన అనుచరులను తీసుకొచ్చాడా? రావ్, ఘోష్ ఇద్దరిలోనూ చిన్న వణుకు ప్రారంభమయింది. ఇంత ఉదయాన్నే ఎవరు వచ్చారో అని ఇంట్లోని ఆడాళ్లతోపాటు విప్లవ్ కూడా బయటకొచ్చాడు. ఆడవాళ్ల కళ్లలో భయం చోటుచేసుకుంది. విప్లవ్‌కు విషయం ఏమిటో అర్థం కావడం లేదు.

"సాబ్! ఆప్‌కా పర్స్ గాడీమే గిర్‌గయా! డబ్బు లెక్క పెట్టుకోండి" అంటూ ప్రయాణంలో రావు జేబులోంచి కారులో పడిపోయిన మనీపర్సును ఘోష్, రావ్‌ల ముందుంచాడు. తన పర్సును గుర్తుపట్టిన రావు అందుకున్నాడు.

తన కర్తవ్యం నెరవేరినట్లు...నిర్లిప్తంగా వెనుదిరిగాడు తాజుద్దీన్.

పశ్చాత్తాపంతో కళ్లలో నీళ్లు తిరుగుతుండగా తలలు దించుకున్నారు రావ్, ఘోష్. ఆడాళ్లిద్దరూ లోపలికి నడిచారు.

విషయం అర్థం కాని విప్లవ్ వెనుదిరిగి వెళుతున్న తాజుద్దీన్‌నే చూస్తూ నిలుచున్నాడు.

❀

## మంచి బ్రేక్!

చాలాకాలం తర్వాత జనం ముందుకి వచ్చిన ఆమనికి రాజేంద్రప్రసాద్‌తో కలిసి నటించిన 'ఆ నలుగురు' చిత్రం మంచి బ్రేక్ నిచ్చే అవకాశాలున్నాయి. ఎందుకంటే ఈ చిత్రంలో ఆమె నటన అందరి ప్రశంసలందుకుంది. సాధారణ గృహిణిగా నటించి మెప్పించి తనకి మళ్లీ అవకాశాలివ్వాల్సిందిగా కోరుకుంటోంది. ముందు ముందు ఆమె ఇలాంటి ఫ్యామిలీ సెంటిమెంట్ చిత్రాల్లో నటించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఎవరేమైని పిలిచి అవకాశాలిస్తారో చూడాలి మరి!

